క్లుప్తంగా

ఆత్మీయ సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

చిల్పూరు/జఫర్‌గఢ్: స్టేషన్‌ఘన్‌పూర్‌లో శనివారం నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సభకు మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, ఎంపీపీ సరితబాలరాజు, వైస్ ఎంపీపీ సరితనర్సింహ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, వంగాల జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు మారేపల్లి శ్యాం కుమార్‌రెడ్డి, చిర్ర నాగరాజు, రంజిత్‌రెడ్డి, వంశి, వెంకటేశ్వర్లు, రమేష్ ఉన్నారు. అలాగే జఫర్‌గఢ్ మండలం నుంచి నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, తీగల కర్ణాకర్‌రావు, బానోత్ రాజేష్‌నాయక్, కుల్లా మోహన్‌రావు, గాదెపాక అయోధ్య, ఇల్లందుల శ్రీనివాస్, ఎడ్ల వెంకటస్వామి, జ్యోతి యాకయ్య, మొగిళిపాక నర్సింగం తదితరులు తరలి వెళ్లాన్నారు.

నియామకం


గణేశ్

జనగామ రూరల్: తెలంగాణ కుమ్మరుల సంఘం జనగామ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా మండలంలోని గానుగుపహాడ్‌కు చెందిన ఏదునూరి గణేశ్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు.

టీడీపీ అభ్యర్థిత్వానికి దరఖాస్తు



జనగామ: జనగామ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన జనగామ మండలం ఎర్రగొల్ల పహాడ్‌కు చెందిన గుగులోత్ కనకరాజు శనివారం దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ భువనగిరి పార్లమెంట్ ప్రెసిడెంట్ కృష్ణమాచారితో కలిసి హైదరాబాద్ పార్టీ ఆఫీస్‌లో దరఖాస్తు అందించారు. ఆయన మాట్లాడుతూ ఎస్టీల సమస్యలతో పాటు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలన్నారు. ఆయన వెంట నాయకులు నేనావత్ గణేష్, అజయ్, దేవునూరి సంపత్, అరవిందన్ ఉన్నారు.

గుండెపోటుతో ఆఫీస్ సబార్డినేట్ మృతి


శ్రీనివాస్ (ఫైల్)

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సబార్డినేట్‌గా పని చేస్తున్న పెండ్యాల శ్రీనివాస్ (46)గుండెపోటుతో మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. మృతుడు శ్రీనివాస్ స్వగ్రామం నిడిగొండ కాగా, బచ్చన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో సబార్డినేట్‌గా విధులను నిర్వర్తిస్తున్నాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఎంపీడీఓ రఘురామకృష్ణ పరామర్శించి ప్రభుత్వం తరుపున దహన సంస్కారాలుకు రూ. 20వేలను అందజేశారు. పరామర్శించిన వారిలో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనాథ్, సీనియర్ అసిస్టెంట్ పంకజం, జూనియర్ అసిస్టెంట్ నితిన్ కుమార్, టైపిస్ట్ కృష్ణకుమార్, సబార్డినేటర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

ఓబీసీ మండల చైర్మన్ సస్పెన్షన్

లింగాలఘణపురం: మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఓబీసీ మండల చైర్మన్ బర్ల కుమార్‌మాధవిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కుమార్‌మాధవిపై నియోజకవర్గ ఇన్‌చార్జ్, కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వ్యక్తి అరెస్టు

జఫర్‌గఢ్: మండలంలోని ధర్గ్యానాయక్‌తండాకు చెందిన బాదావత్ దేవా గుడుంబా తయారీ చేయడంతో పాటు అమ్మకాలు సాగిస్తున్న విషయాన్ని తెలుసుకొని పాలకుర్తి ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి నేతృత్వంలో ఎక్సైజ్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 10 లీటర్ల గుడుంబా, 100 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. బానోత్ దేవాను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తండాలు, గ్రామాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేసినా, అమ్మిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై పద్మ, సిబ్బంది సర్వర్, నవీన్‌కుమార్, సుజాత, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర


చిల్పూరు: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి


నర్మెట: కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఏపీఎం

చిల్పూరు: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం కావేరి, సింధు, వసుంధర గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీఓ ప్రారంభించారు. ఈసందర్భంగా ఐకేపీ ఏపీఎం ఈద రమేష్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఎంపీఓ మధుసూదన్, కావేరి, రాధిక, స్వప్న, భాగ్య, మంజుల, సునీత, శ్రీలత, రజిత, కనుకచంద్రం పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

నర్మెట: ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం మాదారపు రవి అన్నారు. మండలంలోని అమ్మాపూర్, బొమ్మకూర్‌లలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని అన్నారు. ఏ గ్రేడ్ క్వింటాకు రూ.2,203లు, సాధారణ రకం క్వింటాకు రూ.2,183 చెల్లించడం జరుగుతుందన్నారు. శ్రీ సంతోషిమాతా, జై సంతోషిమాతా గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు సలేంద్ర విజయ, అంగోతు లాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సీసీలు యాదగిరి, కవిత, కుమార స్వామి, పంచాయతీ కార్యదర్శి సుజాత, వీఓఏలు, సంఘ సభ్యులు స్వర్ణలత, ఎలమ్మ, బాలచందర్, సువార్త, భవాని, పద్మ, యశోద, సిద్దమ్మ, బాలమణి, రైతులు, హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బచ్చన్నపేట: సాల్వాపూర్‌లో.. ఏపీఎం నాగేశ్వర్

బచ్చన్నపేట: అన్నదాతలు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని ఐకేపీ ఏపీఎం నాగేశ్వర్ అన్నారు. మండలంలోని కొడవటూర్, సాల్వాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీసీలు సందుల నర్సింహులు, సత్యనారాయణ,, వీఓ అధ్యక్షురాలు రజిత, కార్యదర్శి కవిత, వీఓఏలు గంగం వాణీ, రేణుక, కమిటీ సభ్యులు రాధిక, ధనలక్ష్మి, బాలలక్ష్మి, సోని, రైతులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే 'ఆరు గ్యారంటీ'లు


లింగాలఘణపురం: మాట్లాడుతున్న ఇందిర

లింగాలఘణపురం: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావడంతో పాటు ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీంలను తప్పకుండా అమలు చేస్తామని ఆ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. శనివారం మండలంలోని కిష్టగూడెం, డీకే తండా, నాగారం గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తెచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో ఇద్దరు ఉపముఖ్యమంత్రులుగా పని చేసిన కడియం శ్రీహరి, రాజయ్య, నియోజవర్గానికి చేసిందేమీ లేదని, మరోసారి అవకాశం ఇవ్వాలని కోరడం సిగ్గుచేటని అన్నారు. రైతు సంక్షేమం కోసం పాటుపడిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, జిల్లా నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్, విజయ్‌మనోహర్, ఎంపీటీసీ భిక్షపతి, అధికార ప్రతినిధి రాజు, ప్రచార కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

అభయ హస్తం అందించేది కాంగ్రెస్ ఒక్కటే

చిల్పూరు: పేదలకు అభయ హస్తం అందించేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని పార్టీ జిల్లా నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ మారేపల్లి కిషన్‌రెడ్డి అన్నారు. రాజవరంలో శనివారం పార్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, జక్కుల రాజయ్య, మామిడాల యాదవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల ఎల్లయ్య, కర్ణాల యాదగిరి, వెంకటయ్య, శ్రీను , ఎల్లయ్య, మొగిలి పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి



చిల్పూరు: రాత్రికి రాత్రే 8 ఎకరాల పంటచేనును ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలని శనివారం బాధితులు చిల్పూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితులు కేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, అద్వైత్‌రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తమపై కోపంతో మక్క, పత్తి చేనును ధ్వంసం చేశారని, దీంతో తమకు లక్షల రూపాయల నష్టం జరిగిందని తెలిపారు. అనుమానితుల పేర్లను సైతం ఫిర్యాదులో పేర్కొన్నామని, తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై ఎస్సై వినయ్‌కుమార్‌ను వివరణ కోరగా బాధితులు ఫిర్యాదు చేశారని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చర్య తీసుకుంటామన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



లింగాలఘణపురం: మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎంపీటీసీ బర్ల మాధవికుమార్ శనివారం నియోజకవర్గ కేంద్రంలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి వారికి శాలువా కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ జయశ్రీ, జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసు, సర్పంచ్ మర్రి లక్ష్మీభాస్కర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేశం ఉన్నారు.

తాగునీటికి అవస్థలు


ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్‌లో 6, 7వ వార్డుల్లో తాగునీరు రాక అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఖాళీ బిందెలతో జీపీ వద్ద శనివారం నిరసన తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ వార్డులకు 15 రోజులుగా తాగునీరు అందడం లేదని, ఈ విషయాన్ని సంబంధిత అధికారులు, నాయకులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి రోజు చాలా దూరం వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని, వృద్ధులు నీటిని తీసుకు రాలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వార్డులకు తాగు నీరు అందేలా చూడాలని కోరారు. మహిళలు లక్ష్మి, యాదవ్వ, సిద్దవ్వ, రాజవ్వ, వార్డు నాయకులు చింతల బాలయ్య, చిలువేరు భిక్షపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి పలువురు



పాలకుర్తి టౌన్: మండలంలోని అయ్యంగారిపల్లి బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ గోనె వెంకటలక్ష్మి దామోదర్, వార్డు సభ్యుడు వడ్లకొండ అశోక్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కమలాకర్ శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో మాజీ వార్డు సభ్యులు పొన్నాల వెంకన్న, వడ్లకొండ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

కేంద్రం నిధుల వినియోగంపై శ్వేతపత్రం విడుదల చేస్తాం


ప్రచారం చేస్తున్న రామ్మోహన్‌రెడ్డి

దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గంలో కేంద్రం నిధులతో జరిగిన సమగ్రాభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలో జనగామ–సూర్యాపేట రహదారిపై ప్రచార చైతన్య యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం చేపట్టి బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలన తీరుపై విమర్శలు చేస్తూ జాగో తెలంగాణ పేరిట కరపత్రాలను పంపిణీ చేశారు. స్థానికేతరులు, ప్రవాసభారతీయుల మోసపూరిత విధానాలకు చైతన్యవంతులైన పాలకుర్తి ప్రజలు తమ ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ మరింత అభివృద్ధి సాధన కోసం స్థానికుడైన తనకు అవకాశం కల్పించి డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడుదుబ్బ రాజశేఖర్, మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ శ్రీమాన్, పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రాజు, ఝాన్సీ, సత్తయ్య, ఉప్పల్ రెడ్డి, అశోక్, తిరుపతి నాయక్ , కరుణాకర్ , గణేష్ , రాజు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ


స్కూల్ బ్యాగులతో విద్యార్థులు

కొడకండ్ల: పేద విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా దాతలు అందించే సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం రజిత అన్నారు. అమెరికాలో నివసిస్తున్న మూలగుండ్ల జ్యోతిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా హక్యాతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.5 వేల విలువ చేసే స్కూల్ బ్యాగులను అందించగా హెచ్ఎం శనివారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'లక్ష మెజార్టీతో ఎర్రబెల్లి గెలుపు ఖాయం'


కొడకండ్ల: మాట్లాడుతున్న సుధాకర్


దయాకర్‌రావుకు మద్దతు తెలుపుతున్న నాయకులు

కొడకండ్ల: ప్రజాభిమానం కలిగిన జననేత ఎర్రబెల్లి దయాకర్‌రావు అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్వీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థిని నేనే అంటూ ప్రగల్భాలు పలికిన ఝాన్సీరెడ్డి అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరిస్తే తనకు పౌరసత్వం రాకుండా మంత్రి దయాకర్‌రావు అడ్డుకొన్నారని నిందించడం మూర్ఖత్వమేనని అన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గిలకత్తుల సోమశేఖర్, పలు మండలాల అధ్యక్షులు రాహూల్, మధు, రాకేష్, నాగరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లికి నాయీబ్రాహ్మణ సంఘం మద్దతు

పాలకుర్తి టౌన్: అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి ఎమ్మెల్యేగా ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపునకు సంపూర్ణ సహకారం అందిస్తామని మండల కేంద్రంలోని నాయీబ్రాహ్మణ సంఘం మద్దతు పలికింది. శనివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రిని కలిసి మద్దతు తెలిపారు. సోమశేఖర్, సోమయ, సోమేశ్వర్, కృష్ణమూర్తి, కృష్ణ, రాజశేఖర్, సోమన్న, శ్రీనివాస్, హరీష్, శేఖర్, సాయి, గణేష్, సోమనర్సయ్య, శ్రీధర్, సంతోష్, అంజయ్య, నవీన్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దయాకర్‌రావుకు జననీరాజనం అనివార్యం

దేవరుప్పుల: మూడు దశాబ్దాలుగా తిరుగులేని ప్రజాసేవకులుగా కొనసాగుతున్న దయాకర్‌రావుకు జననీరాజనం అనివార్యమని బీఆర్‌ఎస్ మండల సమన్వయకర్త పల్ల సుందర్‌రామిరెడ్డి అన్నారు. మండలంలోని సీర్మాలలో బూత్‌కమిటీల ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. రమేష్‌రెడ్డి, జలంధరెడ్డి, నర్సింహ్మలు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక నాయకుడిని ఆదరించాలి


బచ్చన్నపేట: ప్రచారం చేస్తున్న వేణువందన

బచ్చన్నపేట: శాసన సభ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఆదరించి గెలిపించుకోవాలని ఆ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వేణువందన కోరారు. మండల కేంద్రంలో గడప గడపకు గ్యారంటీ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాలకిషన్‌గౌడ్, రమేష్, మహాత్మాచారి, బాలమణి, మోహిన్‌రెడ్డి, రాములు, రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం


కార్యాలయాన్ని ప్రారంభించిన ఉషాదయాకర్‌రావు

దేవరుప్పుల: రాజకీయాల్లో అడుగిడినప్పటి నుంచి ప్రజాసేవే దయాకర్‌రావు నిత్యవ్యసనంగా మార్చుకున్నారని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు భావోద్వేగంతో అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డులో హనుమాన్ ఆలయంలో పూజ చేసిన అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమగాలిలో సైతం దయన్నను ఎమ్మెల్యేగా గెలిపించి వరుస విజయోత్సవాలకు పాటుపడుతన్న పాలకుర్తి పార్టీ శ్రేణులు, ప్రజల రుణం తీర్చుకోవడమే తమ లక్ష్యమన్నారు. ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషం, సుందర్‌రామిరెడ్డి, నర్సింహారెడ్డి, రమాదేవి, చింత రవి తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి'

దేవరుప్పుల: అన్ని రాజకీయ పార్టీల ఉద్యమ చైతన్యం కలిగిన పాలకుర్తి ప్రజలు కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని ఓయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు ఇప్ప పృథ్వీరెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సబ్బండవర్గాలు సాధించుకున్న తెలంగాణ ప్రభుత్వంలో వ్యతిరేక నేతలను అక్కున చేర్చుకొని దోపిడీ పాలనకు కేసీఆర్ తెరలేపారని ఆయన విమర్శించారు.. రాజకీయాల్లో యువతకు అవకాశం కల్పించే దిశలో కాంగ్రెస్ పథకాల అమలు కోసం ప్రజలు గెలిపించాలని కోరారు.

టెన్త్ టాపర్స్‌కు ప్రోత్సాహకాలు


విద్యార్థులను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

నర్మెట: నర్మెట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులను వివేకానంద ఉపాధ్యాయ పొదుపు సంఘం సభ్యులు శనివారం కాసర్ల వరుణ్‌తేజ్, పిన్నోజు చరణ్, చెక్కిళ్ల అఖిలను సన్మానించి రూ.1,016 లతోపాటు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బత్తుల నరేందర్ మాట్లాడుతూ ఉచిత అల్పాహారం, భోజనంతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన కంప్యూటర్ విద్యను సైతం అందజేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు విద్యనభ్యసించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చాడ రవి తదితరులు పాల్గొన్నారు.

'పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు ఆపాలి'

పాలకుర్తి: అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి పశ్చిమ దేశాల అండతో ఈనెల 7 నుంచి ఇజ్రాయెల్.. పాలస్తీనాపై సాగిస్తున్న దాడులను తక్షణమే ఆపాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 రోజులుగా ఇజ్రాయెల్ పాలస్తీనాపై గాజాను కేంద్రంగా చేసుకొని వైమానిక దాడులతో యుద్ధకాండను కొనసాగిస్తుందని, ఈ దాడుల్లో 2వేల మందికి పైగా చిన్నారులతో సహా 6 వేల మంది మృత్యువాత పడ్డారని అన్నారు. వెంటనే పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు ఆపాలన్నారు. నాయకులు ఎ. వెంకన్న, కొమురయ్య, ఎండీ ఫరీద్, గాదెపాక ఎల్లయ్య, పరమేష్, సమ్మయ్య, అశోక్, నాగరాజు, భాస్కర్, రామచంద్రు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చిల్పూరు: రాజవరంలో బైరగోని సాయిలు, చిన్నపెండ్యాలలో శాగ ఇస్తారి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా రాజవరం సర్పంచ్ మారేపల్లి తిరుమలకృష్ణమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ లలితశ్యాంకుమార్‌రెడ్డి బాధిత కుటుంబీకులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఎండీ యాకూబ్, సూర్యనారాయణ, రంగు రవి, గంగారపు రాజు, యాదగిరి, ఎల్లయ్య, మచ్చ రమేష్, ఉడుత మల్లేష్, అశోక్, మహిపాల్, శంకర్ ఉన్నారు.

ఆర్థికసాయం


నర్మెట: ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

నర్మెట: వెల్దండకు చెందిన బీఆర్‌ఎస్ మండల అధికార ప్రతినిధి వంగ రవి తండ్రి రామస్వామి (69), అదే గ్రామానికి చెందిన గుమ్ముల అంజయ్య (62), మల్కపేటకు చెందిన ఆరూరి ఆండాళు (63) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. కాగా, ఎమ్మెల్సీ , జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో బాధిత కుటుంబాలకు శనివారం నాయకులు ఒక్కో కుటంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించి పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసి మాలోత్ శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి కంతి రాజలింగం, కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, ఉపాధ్యక్షుడు చెప్యాల మహిపాల్ రెడ్డి, సర్పంచ్ రజితారవి, టౌన్ అధ్యక్షుడు నక్కల రవి, బెడదం సుధాకర్, మోహన్, రాజు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి

రఘునాథపల్లి: ఆధునిక వ్యవసాయ పద్ధతిలో పత్తి సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు తెలిపారు. మండలంలోని కోమళ్లలో శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా, కేంద్రీయ పత్తి పరిశోధన కేంద్రం నాగ్‌పూర్ వారి సౌజన్యంతో పత్తి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మధు మాట్లాడుతూ అధిక సాంద్రతగల పత్తి సాగును గమనించి పంట మార్పిడి చేపట్టాలని అన్నారు. పచ్చిరొట్ట పంటల సాగు చేపట్టాలని, దీని ద్వారా క్రిమిసంహారక ఎరువులను తగ్గించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వీరన్న, అశ్విని, డాక్టర్ అనిల్‌కుమార్, మధు, శేఖర్, మమత, వేణు, సుమలత, నిహారిక, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు